*మంథర లేకపోతే కైకేయి వరాలు కోరుకునేదా? రాముడు అడవికి వెళ్ళేవాడా? రావణ వధ జరిగేదా? అప్పుడు రామాయణం ఎలా వుండేది?*

రామచంద్రుడి బుగ్గలు ఎర్రబడ్డాయి.

జనక మహారాజుగారమ్మాయి నీలాకాశం చూసి సిగ్గుపడింది ఆకాశమంత కళ్ళతో తనను చూస్తున్నాడనుకుని సీతమ్మ మల్లెపందిరి చాటుకు వెళ్ళింది. మల్లెల తెల్లదనం. సీతమ్మ ఎర్రదనానికి ఎర్రబారి అక్షింతలయ్యాయి.

తెల్లవారితే రామయ్య పట్టాభిషేకం.

అయోధ్యానగరంలో ఆకాశమంత పందిళ్ళు వేయలేదుగాని మనసంత ముగ్గులు వేశారు. ముగ్గుల తెల్లదనం-పట్టపగలు వెన్నెల పరుచుకున్నట్టుంది. ఒకరింటి పెళ్ళి కాదుగనీ ప్రతి ఇంటా మంగళ వాద్యాలు. సీతమ్మ ప్రతి ఇంటి కోడలు.

# పట్టాభిషేకం

## యం. వి. యస్. హరనాథరావు

అంతఃపురంలో ముసలిరాజు తెల్లబడిన గడ్డాన్ని నిమురుకున్నాడు. అద్దం అబద్ధాలు చెప్పలేదు గానీ, తనే నిజం చెప్పలేదు రాజ్యం చేయలేనని. రాణులు అంతఃపురంలో కాలుపెట్టిన తర్వాత భోగాలతో కాలం గడిచింది. రాణుల కడుపులు వంశలేదన్న దిగులుతో ఎన్నో పంచాంగాలు మారాయి.

ప్రజలు పన్నెత్తి మాట్లాడలేదు.

పుత్రకామేష్టికి అయోధ్యానగరవాసులు ఎంతో సాయం చేశారు. యాగం ఫలించింది.

శంఖచక్రాలు మరచిపోయిన శ్రీమహావిష్ణువు భూమిపై అవతరించాడన్నారు ప్రజలు.

వారు అమాయకులు.

నాలుగు వేదాల్లా వున్న నలుగురు



బిడ్డల ఆటపాటలలో రాజ్యాన్ని మరచినా ప్రజలు తనను క్షమించారు. ప్రజల అమాయకత్వం. రాజభక్తి మాత్రమే తనను యిన్నాళ్ళుగా రాజ్యం చేయిం చాయి. వారి కోరికలను, అవసరాలను తను గమనించలేదు.

ఇపుడు శ్రీరాముడు పట్టాభిషిక్తుడు కాబోతున్నాడు. రామన్న బాణం మారీచ సుబాహులను మట్టుపెట్టింది. రామన్న గుణం ప్రజలలోని మారీచ సుబాహులను మారణహోమం చేసుంది. రామన్న పాదం రాతిని నాతిని చేసింది. రామన్న బాణం కాటి బూడిదకు కాళ్లు రప్పిస్తుంది.

"రామయ్య రాజ్యంలో మీకు శుభం కలుగుగాక."

సౌధంనుంచి ప్రజలను చూస్తూ అన్నాడు-ముసలిరాజు.

కౌసల్యసీతమ్మ అందానికిదిష్టితీస్తోంది.

కొత్త కోడలు ఎన్ని అడుగులు నడిచిందోనని నేలమీద బంగారు గుర్తులను లెక్కిస్తోంది సుమిత్రమ్మ.

రామన్న నీలపు పాదాలకు పారాణి అంటలేదని విసుక్కుంటోంది కైకమ్మ.

రాముడు నీలపు నవ్వు నవ్వాడు.

"భరతుడు వస్తాశా అమ్మా."

"రామా! మన ఇంటలేని రంగు నీకెక్కడిదయ్యా?"

"తమ్ముడికి కబురంపావా తల్లీ."

"తలంబ్రాలు పడి నీ వీపెంత ఎర్రబడిందో చూడు రామా! మిథిలానగరం తలంబ్రాలకే ఇంతబలం వుంటే ఆ సీతమ్మకెంత బలంవుందో .... జాగ్రత్త సుమా."

కైకమ్మ నవ్వులు వెన్నెల పూవులు.

* * *

కుంభకర్ణుడు నిద్ర లేవలేదు.

సూర్యోదయం అయింది.

రావణ తేజం ముందు సూర్యుడు వెలవెలా పోతున్నాడు.

అభిషేకాదులు ముగించుకుని పదితలలవాడు సింహాసనం అధిష్టించాడు.

రాక్షసులు రాక్షసుల్లా వున్నారు.

విభీషణుడు రామన్న బంటులా వున్నాడు.

నాటి సభలో—

జ్యోతిష్కులు లెక్కలు వేస్తున్నారు. తాటియాకులు మోయలేక రాక్షసులు చస్తున్నారు. జ్యోతిష్కులు వేళ్ళు మడుస్తున్నారు. శూన్యంలోకి చూస్తున్నారు. లంకాధినేతను చూసి కళ్ళు మూస్తున్నారు.

సంద్రం కల్లోలంగా వుంది.

లంకిణి కుడికన్ను అదురుతోంది.

జ్యోతిష్కుల మీనమేషాలను వినుక్కున్నాడు రావణుడు. తొమ్మిది తలలు [illegible]న్నవి. అది భరించలేక


# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.




# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

# పాల్ నురుగల సైన్యం రావాలి! మురికిపై దాడిని చేయాలి!!




మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి!! మురికి జిడ్డు మరకలతో ఇవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.

మురికిని నాశనంచేసే కోట్లాది నురుగుల బుడగలు యిముడ్చుకున్నదే — పాల్ డిటర్జెంటు బిళ్ళ.



ఉత్పత్తిదారులు:
అల్ట్రా మరైన్ అండ్ పిగ్మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

Sista's UPL-25A-81-Tel


పదవ తల పెద్దగా అరిచింది.

జ్యోతిష్కుల చేతిలోని తాళపత్రాలు జారిపడ్డాయి

"అమంగళము ప్రతిహత మగుగాక"

నిద్రలో కలవరించాడు కుంభకర్ణుడు.

"హే రాజన్, దుష్టఘడియలు సంభవించబోతున్నాయి."

రావణుడు వులిక్కిపడ్డాడు.

"వివరంగా చెప్పండి. వేగిరపాటు వినాశ హేతువు...." పది తలలు ముక్తకంఠంతో పలికాయి.

"ఏం చెప్పమంటారు. దేవరవారు క్షమించాలి. తమ మరణానికి నాంది జరుగబోతోంది. ఒక ఆడదాని ఈర్ష్యవలన రాబోయే కాలంలో తమకు సంభవించే మరణానికి నేటిరాత్రి కారణభూతం కాబోతోంది. ఆ భూతం పదునాలుగు సంవత్సరాల తర్వాత ప్రభువులను...."

రావణుని పది తలలు వొక్కసారిగా అరిచాయి.

కుంభకర్ణుడు వొత్తిగిలి పడుకున్నాడు.

సూర్యాస్తమయం అయింది.

* * *

పుష్పక విమానం సాగిపోతోంది— అయోధ్యానగరంవైపు దశకంఠుడు విమాన దిశలను పరీక్షిస్తున్నాడు.

అయోధ్యానగరం- మంగళవాయిద్యాలు వినబడుతున్నవి. అవి తన చావుకు చరమ గీతాలు.

ఆకాశంలో పుష్పకం నిలచింది.

కైకమ్మ సౌధపు మెట్లు ఎక్కుతున్న మంధర గొణుక్కుంటోంది.

"ఈ పిలపువాడు రాజ్యం ఎట్లా చేస్తాడో చూస్తాను."

దాని ఆలోచన దాని రూపంలా వికృతంగా వుంది. విషపు నవ్వు నవ్వింది.

ఆ నవ్వు తన మృత్యుదేవత.

రావణుడి ఇరవై కళ్ళు ఎర్రబడ్డాయి.

అంతే—

మంధర మరుక్షణంలో పుష్పక విమానంలో వుంది. ఆమె చెంత రావణుడు సగర్వంగా తన మృత్యుదేవతను పరిహసిస్తున్నాడు.

* * *

ఆ రాత్రి—

మంధర కైకమ్మకు దుర్బోధ చేయలేదు

కైకమ్మ మూడు వరాలు కోరలేదు.

రామయ్య అడవులకు వెళ్ళలేదు.

రామయ్య పట్టాభిషేకం జరిగింది.

పండితుల మంత్రఘోష రామరాజ్యానికి పురిటినొప్పుల్లా వున్నాయి. ●